క్లుప్తంగా

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండటౌన్: పవిత్ర కార్తీక మాసం ఆరంభం మొదటి రోజు మంగళవారం ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో కొలువైన భ్రమరాంబా మల్లికార్జున స్వాములను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించి, మొమెంటో అందజేశారు.

వైద్యురాలు నియామకం



డాక్టర్ రాగిణి

మద్దికెర: స్థానిక ఆరోగ్య కేంద్రానికి మరో వైద్యురాలు డాక్టర్ రాగిణిని నియమించినట్లు ప్రభుత్వ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మంగళవారం తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ నగేష్ ఉన్నత విద్య కోసం వెళ్లడంతో ఆయన స్థానంలో డాక్టర్ రాగిణి బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

తుగ్గలి: వలసల నివారణలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ ఏడాది ముందుగానే ఉపా ధి పనులు చేపట్టారు. జీ.ఎర్రగుడి, తుగ్గలి, పగిడిరాయి, ఉప్పర్లపల్లి, మారెల్ల తదితర గ్రామాల్లో మంగళవారం ఉపాధి పనుల్లో 3,014 మంది కూలీలు పాల్గొన్నారు. జాబ్‌కార్డు కలిగి ఉండి పని కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని కల్పిస్తామని, ఎవరూ వలసలు వెళ్లొద్దని ఈసీ ప్రదీప్‌కుమార్ తెలిపారు. వలసలు వెళ్లకుండా ఉపాధి సిబ్బంది గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.

బదిలీ డాక్టర్‌కు సన్మానం



డాక్టర్ మారుతిని సన్మానిస్తున్న మొలగవల్లి పీహెచ్‌సీ సిబ్బంది

ఆలూరు రూరల్: మండలంలోని మొలగవల్లి పీహెచ్‌సీలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న డాక్టర్ మారుతిని ఆ పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా డాక్టర్ మారుతి ఇక్కడి ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, కిష్టప్ప, గోవిందు తదితరులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. డాక్టర్లు శాంతి, రవికుమార్, మలేరియా నివారణ అధికారి మంజునాథ తదితరులు ఉన్నారు.

17న రైతులకు శిక్షణ

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17వ తేదీన సురక్షిత పురుగు మందుల వాడకం, సమగ్ర చీడపీడల యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ పి.సుజాతమ్మ పేర్కొ న్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. వివిధ సంస్థల భాగస్వామ్యమంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే రైతులకు రవాణా చార్జీలు, భోజన వసతి కల్పిస్తామని పేర్కొన్నారు.

ఆయకట్టు రైతుల్లో చిగురించిన ఆశలు



ఏబీసీ కెనాల్‌లో ప్రవహిస్తున్న నీరు

చిప్పగిరి: ఏబీసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయడంతో మండలంలోని ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురించాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా హంద్రీ–నీవా నుంచి ఏబీసీ కెనాల్‌కు నీటి విడుదలను అధికారులు వారం రోజుల పాటు నిలిపివేయడంతో మండలంలోని ఆయకట్టు రైతుల ఆశలు అడియాసలయ్యాయి. దీనిపై మండల రైతులు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో పలుమార్లు మంత్రి గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో అధికారులు ఆదివారం ఏబీసీ కెనాల్‌కు నీటిని విడుదల చేశారు. దీంతో రెండు రోజులుగా మండలంలోని ఎరూరు, దేగులహాలు, బంటనాహాలు, బెల్డోణ, నగరడోణ తదితర గ్రామాలకు నీరు చేరడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీరు పుష్కలంగా అందుతుండడంతో పొలాలకు నీటి తడులు పెట్టుకుంటున్నారు. నీటి విడుదలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన మంత్రి గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్నకే జనం మద్దతు



గోనెగండ్లలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి



పత్తికొండలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు



మద్దికెరలో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు



శంకరబండలో వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరిస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

గోనెగండ్ల: రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే మళ్లీ మళ్లీ సీఎంగా ఉండాలని కోరుకుంటున్నారని, గడప గడపకు వెళ్లిన సమయంలో ఆయా కుటుంబాల ప్రజలు ఇదే ఆకాంక్ష వెలిబుచ్చుతున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి చాకలి వీధిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఎర్రకోట జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలను అందించామన్నారు. మరో పక్క ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను సైతం పరిష్కరించి అభివృద్ధి చేసి చూపుతున్నామన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకే 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మన్సూర్, బందెనవాజ్, భాస్కర్ రెడ్డి, దొరబాబు, శివరాం, మద్దిలేటి, నాయుడు, మునెప్ప, చికెన్‌రాజా, ఉరుకుందు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి: 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని శంకరబండ సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ విజయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డీ సూర్యనరసింహారెడ్డి మాట్లాడుతూ శంకరబండ గ్రామ సచివాలయం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.21,94,26,565 మొత్తాన్ని లబ్ధిదారులకు అందించామన్నారు. మండల సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన, పంచాయతీ కార్యదర్శి వీరేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, నాయకులు పురుషోత్తంరెడ్డి, సుంకర రామాంజినేయులు, ప్రకాష్ , నాగేశ్వరరావు, నరసింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను సర్పంచ్ ఆవిష్కరించారు.

మద్దికెర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మద్దికెరలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా స్థానిక సచివాలయం -3 వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశలో పరుగులు తీస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు. సర్పంచ్ సుహాసిని, ఐడీసీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు శాంతన్న, మండల కన్వీనర్ గంపల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ కవిదాసు, నాయకులు రామాంజులు పాల్గొన్నారు.

చిప్పగిరి: రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగనన్నతోనే సాధ్యమని ఎంపీపీ జూటూరు హేమలత అన్నారు. మంగళవారం దేగులహాలు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాలతో పోస్టర్‌ను ఆవిష్కరించారు. సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున, కన్వీనర్ మారయ్య, నాయకులు లాల్‌స్వామి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

నందవరం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శివారెడ్డిగౌడ్, జేసీఎస్ కన్వీనర్ చాంద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం–3లో 'సంక్షేమం, అభివృద్ధి డాష్ బోర్డు'ను వారు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా వెళ్లి ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. స్థానిక గ్రామ సచివాలయం–3 పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.22.23 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. ఆయా సంక్షేమ ఫలాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు నిఖిల్ చక్రవర్తి, సర్పంచులు తోట సావిత్రి, విరుపాక్షిరెడ్డి, ఎంపీడీఓ దశరథ రామయ్య, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండటౌన్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ఎంపీపీ ఎం.నారాయణదాసు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.శ్రీరంగడు అన్నారు. మంగళవారం పత్తికొండ గ్రామసచివాలయం–3లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించారు. శ్రీరాములపేటలో స్థానిక ప్రజలతో కలసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ కొమ్ముదీపిక, మాజీ సర్పంచ్ సోమశేఖర్, పార్టీ నాయకులు కారం నాగరాజు, కొమ్ము నెట్టేకల్లు, భాస్కర్‌నాయక్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నుంచి మంచి జరిగి ఉంటే వచ్చే ఎన్నికల్లో మరోసారి ఓటు వేసి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ కోరారు. మంగళవారం ఆయన హొళగుంద సచివాలయం–3 పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలి' కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. అలాగే సంక్షేమ క్యాలెండర్లను పంపిణీ చేశారు. సచివాలయం–3 పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా రూ.24.21 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. అనంతరం బస్టాండులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున, ఎంపీటీసీ, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: స్థానిక సచివాలయం–3 లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీరేష్ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సచివాలయం–3 పరిధిలో రూ.16.79 కోట్లను వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. ఎంపీటీసీ ఎల్లమ్మ, సచివాలయ కన్వీనర్లు ఈరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.



పగిడిరాయిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దేగులహాలు గ్రామంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హేమలత



నందవరంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంబాలపాడు సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



హొళగుందలో మహిళకు సంక్షేమ క్యాలెండర్ అందిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్



ఆలూరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మళ్లీ వైఎస్ జగనే సీఎం కావాలి

తుగ్గలి: పేదల అభ్యున్నతి కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మంగళవారం పగిడిరాయిలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జగన్నాథ రెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సచివాలయ పరిధిలో వివిధ పథకాల కింద రూ.33.69 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అయినట్లు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు నాగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు నారాయణనాయక్, నాగప్ప, బసిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హుసేన్, లాలిరెడ్డి, హనుమంతు, శేఖరరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

కృష్ణగిరి: అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగనన్నతోనే సాధ్యమని, జగనన్నను మరోమారు సీఎంగా గెలిపించుకుందామని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేశ సుభాషిణి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో మంగళవారం వారు పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు, సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డితో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ వివ రాల బోర్డు ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ తిరుగుతూ గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. కంబాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకా ల ద్వారా రూ. 26 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. నాయకులు కృష్ణమూర్తి, మాధ వరావు, లక్ష్మీకాంతరెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, హరిజన మద్ది, జయరాముడు, వెంకటేష్, మాధు లు, శ్రీరాములు, మహేంద్ర, ఈశ్వరయ్య, జయచంద్రుడు, ముద్దయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

చేసిన మేలును ప్రజలకు వివరిద్దాం



గూళ్యంలో పర్యటిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం

హాలహర్వి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిద్దామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కన్వీనర్ భీమప్పచౌదరి ఆధ్వర్యంలో మండలంలోని గూళ్యం–1 గ్రామ సచివాలయం పరిధిలో 'ఏపీకి వైఎస్ జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గాదిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.22,37,20,228 లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఆయా పథకాల లబ్ధికి సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కిందన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణస్వామి, జెడ్పీటీసీ లింగప్ప, ఎంపీపీ నెట్టికంటమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రంజిత్, వైస్ ఎంపీపీ వస్సుర, నగేష్, సర్పంచ్ ఉలిగమ్మ, దిబ్బలింగ, లింగమల్లప్ప, బజారప్ప, ఎంపీడీఓ ఆంతోనీ, తహసీల్దార్ మల్లికార్జునస్వామి, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంకటేష్‌ను పరామర్శిస్తున్న మంత్రి

ఆర్థిక సాయం అందజేత

హాలహర్వి: మండలంలోని బాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటేష్ 20 రోజుల క్రితం యాక్సిడెంట్‌లో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం బాధితుడి ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

'స్పందన' పక్కాగా నిర్వహించాలి

నందవరం: మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి మంగళవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించాలని తహసీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీఓ దశరథరామయ్య సూచించారు. స్థానిక గ్రామ సచివాలయం–1లో అధికారులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమానికి ప్రతి మండల అధికారి, సచివాలయ సిబ్బంది హాజరు కావాలన్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంగళవారం నిర్వహించిన స్పందనలో 6 అర్జీలు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి వచ్చాయని వెంటనే పరిష్కరించామని పేర్కొన్నారు. ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పొరపాట్లకు తావివ్వొద్దు



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి మల్లికార్జున

ఆలూరు రూరల్: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని ఆలూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మల్లికార్జున అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఓ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులు ఉంటే ఆయా పోలింగ్ కేంద్రాల బీఎల్‌ఓలను సంప్రదించి సరి చేసుకోవాలన్నారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 2, 3 తేదీల్లో మరోసారి ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 1 తేది నాటికి 18 ఏళ్లు నిండే వారందరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. పేరు, చిరునామా, వయసు మార్పు ఉన్న ఓటర్లు ఆన్‌లైన్ లేదా నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో ఫారం–7 అందించి తప్పులు సరి చేసుకోవాలని సూచించారు. ఏఈఆర్వో రామాంజినేయులు, ఎన్నికల డీటీ గుండాల్‌నాయక్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ బసన్న గౌడ్ తదితరులు హాజరయ్యారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ఎమ్మిగనూరురూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 70వ సహకార వారోత్సవాల సందర్భంగా ఎర్రకోట గ్రామంలోని కడిమెట్ల సహకార సొసైటీ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న సొసైటీలకు జీవం పోసిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు. వైద్య విధాన కమిటీ ద్వారా నిధులు మంజూరు చేయించి వాటి అభివృద్ధికి దోహదపడ్డారని, అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షులు పద్మావతి, సీఈఓ దత్తాత్రేయ స్వామి, దయాకర్ రెడ్డి, డైరెక్టర్లు నాగభూషణం రెడ్డి, బొడ్డన్న, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: జొన్నగిరి సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్యాంకు సీఈఓ గిడ్డయ్య సహకార పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పరి: విశాల సహకార పరపతి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని మండల సొసైటీ చైర్మన్ గోవర్ధన అన్నారు. మంగళవారం ఆస్పరిలో సొసైటీ వారోత్సవాలు సీఈఓ ఆశోక్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. చైర్మన్ గోవర్ధన మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన రైతులందరికీ రుణాలు అందిస్తామని, రుణాలు పొందిన వారు సకాలంలో వాయిదాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సొసైటీ సిబ్బంది సుధాకర్, వెంకటరెడ్డి, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: ప్రభుత్వ ప్రోత్సాహంతో సహకార సంఘాలు బలోపేతమౌతున్నాయని స్థానిక టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని టౌన్ బ్యాంక్ ఆవరణలో డైరెక్టర్ గంగుడి శ్రీరాంతో కలిసి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. పాలకవర్గంతో పాటు సిబ్బంది సమష్టి సహకారంతో బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఈఓ గంగాధర్, డైరెక్టర్లు సయ్యద్‌చాంద్, మహానందయ్య, తట్టి బుడ్డప్ప, వడ్డెరంగన్న, పల్లవి రాజశేఖర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఉత్సవాలు

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని పెద్దహుల్తి గ్రామంలో హుల్తి లింగేశ్వరస్వామి, కారుమంచి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలను గ్రామస్తులు ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు తరలివస్తారు. బుధవారం బీరప్ప డోళ్లు, భజన బృందాలతో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలతో ప్రధాన ఆలయానికి సాగిన అనంతరం స్వామివార్ల కాలి స్పర్శ కోసం భక్తులు బోర్లా పడుకుని ఎదురుచూడటం ఆనవాయితీగా వస్తుంది. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఆలయం వద్దనే అన్నదానం ఏర్పాటు చేస్తారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మిగనూరు గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు .గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం పట్టణంలోని గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పుస్తక విభాగంలో కలియ తిరిగి పలు పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయంలో పత్రికల గురించి లైబ్రేరియన్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న పాఠకులు, విద్యార్థులతో ముచ్చటించారు. పుస్తక పఠనం అలవర్చుకోవాలని, విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యేను గ్రంథాలయాధికారి శాలువా, పూలమాలతో సత్కరించారు.

జగనన్నతోనే జనరంజక పాలన



లబ్ధిదారుడికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

గోనెగండ్ల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గోనెగండ్ల 6, 9వ వార్డులలో, సాయంత్రం బైలుప్పల గ్రామంలో అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎర్రకోట జగన్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. గత టీడీపీ హయాంలో ప్రచార ఆర్భాటంతో శంకుస్థాపనలు చేసి పనులు విస్మరించారని, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామన్నారు. మ్యానిఫెస్టోలోని హామీల్లో 99 శాతం మేర అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్, కన్వీనర్ దొరబాబు, బైలుప్పల సర్పంచ్ బజారి, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ శివరాం, మద్దిలేటి, చికెన్ రాజా, ఉరుకుందు, నాయుడు, మునెప్ప, మనోహర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పాతకక్షలతో దాడి

మద్దికెర : మండల కేంద్రంలో పాతకక్షలు మనసులో పెట్టుకొని ప్రత్యర్థి వర్గం వారు దాడి చేయడంతో పరమేష్, రాయుడు, చిన్న మద్దయ్య, సురేష్ గాయపడ్డారని, బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్ మంగళవారం తెలిపారు. గతంలో ఇరువర్గాలవారు ఘర్షణ పడ్డారని అది మనసులో పెట్టుకొని మంగళవారం దాదాపు 20 మంది వ్యక్తులు దాడి చేయడంతో గాయపడిన వారిని వైద్య పరీక్షల కోసం కర్నూలు వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన గాదిలింగ, రమేష్, తిప్పన్న, ఈశ్వర్, ప్రకాష్, నాగరాజుతో పాటు మరికొంత మందిపై కేసు పెట్టినట్లు వారు తెలిపారు.

మధుమేహంపై నిర్లక్ష్యం వద్దు



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మద్దికెర: 30 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ మధుమేహం పట్ల నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి శ్రీలక్ష్మి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో అంతర్జాతీయ మధుమేహం దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అలసట, విపరీతమైన దాహం, ఆకలి ఎక్కువ కావడం, ఎక్కువ సార్లు మూత్ర విసర్జన, దెబ్బ తగిలితే త్వరగా మానకపోవడం వంటి లక్షణాలు మధుమేహానికి సంకేతాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ముఖ్యంగా తీపి పదార్థాలకు దూరంగా ఉంటూ ఆహారంలో ఆకుకూరలు, పీచు పదార్థాలు, గుడ్డు వంటివి తీసుకోవడం వల్ల మధుమేహం నివారించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్స్ తీసుకోవడం, అధిక బరువు వల్ల వయసుతో సంబంధం లేకుండా ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకోకపోతే చాలా ప్రమాదమన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాష, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.